ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం, 19-12-1976

పెద్ద కథ:

దీపం

(గతవారం తరువాయి)

ఊరి నుండి వచ్చిన మూడు రోజులకు బదలీని కలిసాడు. చంద్రకాంత్ కుశల ప్రశ్నలయిన తరువాత "ఇద్దూ. మన పెండ్లికి అన్ని ఏర్పాట్లు చేసి వచ్చాను. ఈ నెలలోనే మన పెళ్ళి జరిగి తీరాలి. ఏమంటారు దేవిగారూ?" అని అడిగాడు.

"పెళ్ళా? నన్ను సంప్రదించకుండా నాకే ఏర్పాటేమిటి?" అంది ఆశ్చర్యంగా ముఖం పెట్టి, "నన్ను సంప్రదించడం అవసరమని పించింది. నీవు ఓకే అంటావని తెలుసు. ఇంకా ఎంత కాలం ఈ ఒంటరి బ్రతుకు? మన ఇద్దరి అభిప్రాయాలు, మనస్సులు ఒకటైనవి తయవాత. నీవు నా కొరకు తపించుకుపోతున్న "తపస్వి"వి. కాదనగలవా ఇద్దూ? నేను మాత్రం నిన్ను కాక వేరేవాళ్ళని అంగీకరించగలనా? కనీసం ఒక స్థానంలో వేరేవాళ్ళని ఊహించలేను గూడ, ఇద్దూ" ఇలా ప్రేమపూర్వకంగా మాట్లాడుతూ పోతున్న చంద్రకాంత్‌ని గుడ్లప్పగించి చూడడం తప్ప మరేం చేయలేని స్థితిలో వుండిపోయింది బదర్. తన గత చరిత్ర తెలిస్తే ఇతనంగీకరిస్తాడా? ఈ మాట అన్నీ నీటి మూటలవుతాయా? లేక తన హృదయ పలకం మీద చెరగని ముద్రికలవుతాయా అని ఆలోచిస్తూ భయంతో కంపించుకపోతూ ఊగులాడుతూంది బదర్ మనస్సంతా.

వరస్థితిలోనుండి ఉన్న బదర్‌ని కుదుపుతూ "ఇద్దూ, ఏ లోకంలో ఉన్నావు? ఏం? జవాబు చెప్పవేం? చెప్పు. నిన్నేరకుకు వంప్రదించాలి? నేనంటే నీకు యిష్టం లేదా? నేను నీకు తగినవాడిని కానా? నీవు లేకపోతే నాకీ జీవితమే వద్దు, బదర్. ఏమిటీ మౌనం? నాపై నిస్పృహం లేదా? మనస్సు విప్పి మాట్లాడు. ఈ మౌనంతో నన్ను వేధించకు". అంటూ ప్రాదేయపూర్వకంగా అడిగాడు చంద్రకాంత్.

అలా మరీ మరీ ఉద్రిక్తతవుతున్న చంద్రకాంత్ నోటిని తక్కున తన చేతితో మూస్తూ, "లేదు, లేదు చంద్రా నీపై నమ్మకం లేకకాదు. నీ మీద యిష్టంలేక అపలేకాదు. ఎలాచ్చి నా జీవిత చరిత్రలోనే కొన్ని అపక్రతులు ఉన్నాయి. నా పూర్తి కథవింటే మీరు నాముఖంగూడ చూడడానికి యిష్టపడరు. నన్ను ఎందుకు సంప్రదించమన్నానంటే మీకు నన్ను గురించి చెప్పవలసింది చాలా ఉంది. అదంతా విన్న తరువాత నాకు మీ 'అర్థాంగి'గా ఉండే అర్హతలు ఉన్నాయో, లేదో నిర్ణయించండి, చెప్పమంటారా?" అని ప్రశ్నించింది భయంగా. "చెప్పు, ఇద్దూ! అవుతుగాని నీ మనస్సు కుదటపడేలా లేదు. నీవు చెప్పబోయేది ఎంత భయంకరసత్యం అయినా, ఎంత హీనంగా వున్నా వరే నా నిర్ణయం మారదు. నీకన్నట్టే కొరకే చెప్పు, వింటాను, నాకు మాత్రం నీ వెనుకటి చరిత్రతో పనిలేదు. గతం గతస్తి. అవునా? నీవు చెప్పదలచే విషయం నాలో ఏ విధమైన కలవరం కలిగించదు. ఊఁ, పరే. చెప్పింక కొంచెం తొందరగా" అన్నాడు చిరునవ్వు నవ్వుతూ చల్లగా.

ఎలా మొదలు పెట్టాలో తెలియక కాసేపు అయోమయ స్థితిలో వుండిపోయింది బదర్. చివరకు ఒక గాఢ నిట్టూర్పు వదలి చేయి దాచి చంద్రకాంత్ ముందుంచి, "నాకు ఒట్టువేసి చెప్పండి. నా కథ పూర్తిగా విని నన్ను మీరు వివాహం చేసుకోకపోయినా పరే, మన ఈ ఆత్మీయతకి భంగం కలుగనీయనని ఇప్పటిలాగే ప్రశాంతం మన అనుబంధం ఉంటుందని" అంది.

చంద్రకాంత్ వెంటనే తన చేతిని ఆమె చేతిలోనికి, "ఎన్నిసార్లు చెప్పినా నీ మనస్సు నీకు అర్థం కాదేం? మన మధ్య అనురాగ బంధం ఎట్టి పరిస్థితులకు వదలిపోదు. మన ఆత్మీయతకి అవధులంకమూ రాదు. నేను నీవాడిని. నీకే నీవాడిగా వుంటాను. పరేనా" అంటూ ఆమె చేతిని తన పెదవులతో స్పృశించి వదలిచేసారు.

"తంత్రా! నాకు పెళ్ళయింది... కాని... కాని పేరుకి మాత్రమే!" చంద్రతో ఏలా తలనం లేదు. వింటున్నాడు.

"అతను భార్యకానికి పనికి రాడు. ఆ సంగతి నాకు తప్ప మా వాళ్ళెవరికీ తెలియదు. "తన్ సంగతి ఇతరులకు తెలియనివ్వలేదు. ఇనుమిడ్డుం లోకుల నాలోని మానవత్వం నాచే ఆ పనిచేయనివ్వలేదు. తెల్లారిన తరువాతగూడా మిత్రుడి సంగతి అయిగలేదు. "ఇక మీదట మీస్నేహితులెవ్వరూ మనఇంటికి రావడానికి వీల్లేదు". అన్నాను గట్టిగా. అతను నామీదమీదకి వస్తూ. "నీవు ఎవరే వర్ధనడానికి? ఇది నా యిల్లు. నా యిష్టం లంజకానా" అని నీవు మీద ఒక దెబ్బ వేసాడు. "ఇంతకీ ఈ గాడిదకు వాడు నచ్చివుండిదు, అందుకే వాణ్ణి తరిమికొట్టింది. ఆ సాలెగాడు గూడా వట్టి పిరికి గొడ్డు. అందుకే ఆరది బెదిరిస్తే పారిపోయాడు" అంటూ తిట్టసాగాడు అనాగరికంగా.

ఈ భయంకర వాతావరణంనుండి బయట పడ్డామని పారిపోదామని ప్రయత్నించాను. కాని చేతకాక దొరికిపోయాను. ఆత్మహత్య చేసుకొనే పాటి ధైర్యం లేదు నాకు. అందుచే కుక్కిన పేనులాగ పడివున్నాను మరే మార్గం లేక.

మరోసారి ఇంకో అయనను అదే పరిస్థితులలో కలుసుకొన్నాను. కాని అతను చాలా మంచి మనసున్న మనిషి. అతని పేరు రవీందర్. బెదురుకున్న నా అవయవాలని, కండ్లలోని కన్నీటిని చూచి అతను నన్నర్థం చేసికొన్నాడు. భయపడొద్దని రేపొచ్చి అన్నీ మాట్లాడుతానని చెప్పి వెళ్ళిపోయాడు. రెండోరోజు మా అయన యింట్లో లేనపుడు వచ్చాడు. "ఇటువంటి పనులు చేయడం నీకిష్టం లేదు కదూ! మీ అయన నిన్నీ పనికి ఉపయోగిద్దామని ఆశపడ్డ

(మిగతా 5 వ పేజీలో)

ఇప్పర్తి రాధాకుమారి

మొదట్లో అయన, అయన తరువాత్లు నా ఉద్యోగానికి ప్రతిపటించినా తరువాత...తరువాత అంగీకరించక తప్పలేదు. నాకు వచ్చిన జీతం మొత్తం అతను తీసుకొనేవాడు. ఒక్కసారైనా చీర కొనిపెట్టేవాడు కాడు. చివరకు 'టీ' త్రాగడానికిగూడ నా దగ్గర చిల్లర డబ్బులు ఉండనిచ్చేవాడు కాడు. రాను రాను సాడింపులు, అనుమానాలు ఎక్కువ అయినాయి. నేను ఎప్పుడైనా ఎదురు జవాబిస్తే చెంప చెళ్లుమనిపించేవాడు. నా ఆత్మాభిమానాన్ని చాలా మట్టుకు చంపుకొని బ్రతికాను.

ఇలా వుండగా ఒకరోజు...అతని మిత్రుడట తమిళియన్స్ అట...తీసుకొచ్చి—ఇతనునా స్నేహితుడు—కొన్ని రోజులపాటు వ్యాపారరీత్యా యిక్కడ ఉండవలసి వచ్చింది. మన యింట్లోనే వుంటాడు. అతనికి నీవు మంచి అతిథ్యమివ్వాలి అని చెప్తూ నాకు పరిచయం చేశాడు. నేను నమస్కారం పెట్టడానికి తలెత్తి అతణ్ణి చూశాను. ఆ తరువాత అకారణం నాకు చాలా భయం కలుగజేసింది. నా వైపు ఒక విధంగా — పైకి క్రిందకు చూస్తూ వెకిలిగానవ్వాడు చింపాంజి ముఖం పెట్టుకొని. అతణ్ణి చూస్తే యింతవరకు ఎవరి మీదా కలుగనంతటి వీహ్యభావం నాలో కలిగింది. మాటిమాటికి మీసాలుమెలిపెట్టూ, వంకతూపులు చూస్తూ బైలాయించాడు. మా ఆయన మీద నాకు చాలా కోపం వచ్చింది. ప్రక్కకి పిలిచి వాణ్ణి చూస్తే చాలా భయంగా ఉంది తొందరగా మన యింట్లో నుండి పంపించేయండి అని మొరపెట్టుకున్నాను. నిర్దాక్షిణ్యంగా నా కోరికని త్రోసిపుచ్చాడాయన. మనిషికే విలువలేదు, ఇంక నా మాటకొక విలువా! వచ్చినట్లు నోరు మూసుకొని నాకు యిష్టం లేకపోయినా యాంత్రికంగా చేసేదాన్ని అన్ని పనులూ.

ఓ రోజు రాత్రి మామూలుగా వాళ్ళిద్దరికీ బయట మంచాలు వేసి నేనులోపల గొళ్ళెం పెట్టుకొని పడుకున్నాను. అర్ధరాత్రి ఎవరో తలుపుకొట్టున్నారు. బహుశా మా యింటాయనే అయివుంటాడనుకొని తలుపు తీశాను. చూస్తే ఆ వచ్చిన చుట్టం దయ్యంలాగ వస్తులోపలికి వొస్తేనీ తలుపు గడియ పెట్టేసాడు. నేను భయంతో పెద్దగా అరచాను.

"బదరున్నిసా! అరవకు. ఆ అరపులకు నేను బదవను. నీవు ఎంతగట్టిగా అరచినా, ఎంత గట్టిగా మొత్తుకున్నా నీ మొగుడు వచ్చి నిన్ను తంతాడేగాని నన్ను ఏం అనడు గూడా. నీ మొగుడే ఈ పనికొరకు మద్రాసుమండి రప్పించాడు. మర్యాదగా నా దావివికా! నీ మర్యాద దక్కించుకో" అంటూ నా రెండు తుంటలు గట్టిగా పట్టుకున్నాడు కామోద్రిక్తుడై.

నేను అతని పట్టుమండి విడిపించుకొని దగ్గరలోవున్న అలమర తెరచి బాకు చూపెట్టూ, "నన్ను పొందాలని ప్రయత్నిస్తే యిది నీ గుండెలోకి పోతుంది. బ్రతకాలని ఆశవుంటే మర్యాదగా వెళ్ళు బయటికి" అన్నాను.

అసహ్యంగా బెదురుగా నవ్వుతూ, "నిన్ను బలవంతం చేయడం నాకు వచ్చు. నీ పెనిమిటి రమ్మంటే వచ్చాను నీ దగ్గరికి. నాకుదా యింద మాటికి వ్యవహారం పడికాదు...ఫీ, ఫీ ...తుడ్డుఇస్తే మాకు చానమంది వచ్చేదాళ్ళున్నారు. నీవుదా నాకు వద్దే... వద్దే..." అంటూ గడియ తనే తీసుకొని—వాడి సూటకేసుగూడా పట్టుకొని కాదుపీకటిలో సాగిపోయాడు. చుట్టపై వచ్చి దయ్యమై పట్టుకోబోయిన వాణ్ణి అలా వదిలించుకున్నాను.

ఏమీ ఎదుగనట్లు వచ్చుకొన్న మా ఆయన్ని—నేను లేపలేదు, అతని వన్నాగమే అని తెలిసింది కదా. నిద్రపోతున్న ఆ మనిషిని పొడిచి బండేయాలనిపించినప్పటికీ కోపం వచ్చింది. కాని

"బీజం వేసినవాడిదె భూజం"

—తిరుమల శ్రీనివాసాచార్యులు

బీజం వేసిన వాడిదె భూజం
ఎదువును పోసిన వాడిదె తరువు
చెంబెడు నీళ్ళను పోయనివాడికి
చెట్టుమీద హక్కెక్కడిది?
పదవదాన నవరావచంద్రికల
ఎదనిండలో మృదుసుధాబిందువుల
నొలికే కవితలు చిలికిన వాడికె
యుగయుగాన సమ్మానం.
సుఖాలమువాలచూపే తెలియక
నిద్దురజుద్దుల నీడపడనీక
కట్టుబాటులో వదివినవాడే
పట్టాలను చేపట్టేది.
కంటకాలనే కమలాలనుకొని
పంకజలాన్నే పవ్వీరనుకొని
ఎండకు వానకు ఓర్చుగుండెకే
వండిన ధాన్యంపై అధికారం.
గువ్వనరేగే జ్వాలలు నిండిన
నిప్పుకొలిమినే గుప్పిటపట్టుక
లోహాలను కరిగించే కార్మిక
దేహాలదె కాదా కాణ్ణా!
జన్మభూమికై కండనువీడే
గ్రామికునిదె ఎన్నటికి జవానా!
గాత్రాన్నే క్షేత్రంగా మలచి
సత్తువనే విత్తనముగ చల్లి
త్యాగాన్నే జలధారగపోసి
కానే పంటగ వండినవాడే
జాతికి నేతగ నిలిచేది—నర
జాతికి జ్యోతిగ వెలిగేది.
రోగం నొప్పులు కానుత్రాగి—అను
రాగాన్నే చమదాలుగాపోసి
మల్లెపువ్వులా వల్లగపెంచే
తల్లిదే అమృతవాక్కు—ఆ
తల్లికె పిల్లలపై హక్కు.
అంతవిశాలపు ఆకాశానికె
అర్కేందుల కనగల్గేహక్కు.
ప్రభాపుంజాన్ని ప్రసరిస్తేనే
భాస్కరనామం దక్కేది.
జలాన్ని కురువని మేఘాలకు—ఆ
జలాన్ని త్రాగే హక్కేది?
పరిమళమైనా ప్రకాశమైనా
విరిసేవువ్వుల సొమ్ములని
వార్తాపత్రికగా గుర్తించుట
వాస్తవాల చిత్రిస్తేనే.
తక్కువి శీలం కలిగినవాడే
మొక్కులు అందుకునేది
పాపుపగలతో బ్రతుకుగడిపితే
రామరాజ్య మెట్లబ్బేది!
ప్రజాక్షేమాన్ని కోరేవాడే
పాలకుగా జీవించేది.
విధులులేకుండ పదవులులేవు
జీవంలేనిది భావంలేదు
విత్తనమంటేనేగా మొక్కలు
భాధ్యతలంటేనే మరి హక్కులు.

(ఆకాశవాణి సౌజన్యంతో)

రాష్ట్రంలో ఖనిజ సంపద

భూగర్భంలో ఖనిజనిధులు ఎట్లా ఏర్పడ్డవో తెలుసుకొందాం. భూమిపై నేల నీరు ఏర్పడ్డప్పటినుంచి, అంటే సుమారు 400 కోట్ల సంవత్సరాల నుంచి, భూమి అప్పుడప్పుడు కొంత కాలంపాటు తీవ్రమైన వేడి ఒత్తుడుల ఒడుదుడుకులకు లోనవుతువచ్చింది. ఆ కాలాలలో భూమిలోపలినుంచి మరిగే రాతిద్రవం బ్రద్దలగుండాపైకి ఉబుకుతూ వచ్చి, దానితోపాటు ఒక్కొక్కచోట ఖనిజనిధులు తేలిడ్డవి. ఆ రాతిద్రవం భూమిపై భాగంలోని అగ్నిరాళ్ళను, బండురాతిపొరలను చొచ్చుకువచ్చేటప్పుడు, వాటికలయికవల్లకూడా ఖనిజ నిధులు ఏర్పడ్డవి. కొన్ని ఖనిజనిధులు రాళ్ళపై తిల్యింపల్ల, కొన్ని నిధులు సీటి ప్రవాహంవల్ల, పోగయి ఏర్పడ్డవి.

భూమిమీద గట్టిభాగాలుకల జీవాలు తిరుగుట మొదలయి 60 కోట్ల సంవత్సరాలు గతించినవి. రాళ్ళు ఏర్పడ్డ కాలాన్ని కొన్ని ఖనిజాలలోని ప్రత్యేక అణువులుపొందే పరిణామపు పరిమాణం బట్టి నిర్ణయిస్తారు. 60 కోట్ల ఏండ్లకు పూర్వమే ఆంధ్రప్రదేశపు రాళ్ళు చాలా భాగం ఏర్పడ్డవి. తూర్పుకనుమలరాళ్ళు 250 కోట్ల ఏండ్లక్రిందటే ఏర్పడి. మార్పుచెందినవి. నెల్లూరు అభ్రక నిధులు 200 కోట్ల ఏండ్లక్రిందట, రామగిరి బంగారునిధులు 160 కోట్ల ఏండ్ల క్రిందట, వజ్రకరూరు వజ్రాలు 110 కోట్ల ఏండ్లక్రిందట ఏర్పడ్డవి. ఆ కాలాలలో ఈ భూభాగం గొప్ప ఒడుదుడుకులకు లోనయింది.

60 కోట్ల సంవత్సరాలకు ఇవతల, 31 కోట్ల ఏండ్లక్రిందట, గోదావరి ప్రాంతంలో పెద్ద బ్రద్దలందోన ఏర్పడి, బొగ్గునిధులుగల గోండ్వన శిలా సమూహం ఏర్పడింది. కిన్నర కోట్ల ఏండ్లక్రితం,ఆంధ్రప్రదేశపు వాయవ్య భాగంలో దక్కను ట్రాపులావాలు ఉధృతంగా ఉబికి పారినవి. 7 కోట్ల ఏండ్లక్రిందట. మళ్ళీ 10 లక్షల ఏండ్ల క్రిందటనూ పెద్ద ఒడుదుడుకులు సంభవించినవి.

తూర్పు కనుమల ఒండు రాళ్ళల్లో మాంగనీసు ఖనిజ నిధులు శ్రీకాకుళం జిల్లాలో కోరూరు—దేవాడ, చిన్నబంటుపల్లి—వల్లాపురం ప్రాంతాలలో ఉన్నవి. ఇనుప ఖనిజ నిధులు ప్రకాశం జిల్లాలో మణికేశ్వరం, పేర్నమిట్ట, కొనిజేడు, నసంవూడి వద్దను, చిత్తూరు జిల్లాలో శరనసంచేడు, నరహరిపేట వద్దను ఉన్నవి. ఈ ఇనుప ఖనిజ పదార్థం తూర్పుకనుమల ఒండు రాళ్ళల్లో గాని, లేక నెల్లూరు చీలిక రాతి ఒండులలో అభ్రక నిధుల పుట్టుకకు పూర్వమున్న వాటిలో గాని, మొదట ఏర్పడి ఉండవచ్చు. మాంగనీసు, ఇనుప ఖనిజ పదార్థాలు ఒడుదుడుకుల కాలంలో మార్పు చెందినవి. 200 కోట్ల ఏండ్ల నాటి కాలంలో ఏ ఏ ఖనిజ నిధులు ఎలా ఏర్పడ్డాయో చూద్దాం!

పేగ్మటైట్లలో ముఖ్యంగా సంబంధమున్న ఖనిజనిధులు ఈ కాలంలో ఏర్పడ్డవి. పేగ్మటైట్లు అభ్రకపు చీలిక రాయిని చొచ్చిన చోట్ల అభ్రకనిధులు, గ్రానైటు వెరఖల్లులు గల తూర్పు కనుమల ఒండు రాళ్ళను చొచ్చిన చోట్ల గ్రానైటు కుడుములు, మోలిబ్డినైటు సైదుఖల్లులుగల గ్రానైటులను చొచ్చిన చోట్ల మోలిబ్డినైటు నన్న ఈ నెలలు ఏర్పడ్డవి.

అభ్రక నిధులు నెల్లూరు జిల్లాలో గూడూరు, నైదావురం, కలిచేడు, పొదలకూరు, మరుపూరు, సంగం ప్రాంతాలలోను, గ్రానైటు నిధులు శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కంకం జిల్లాలలో పలుచోట్లను, మోలిబ్డినైటు కడపనగరు మెదక జిల్లాలలో పలుచోట్లను, ఉన్నవి.

పేగ్మటైట్లలో ఉన్న పలుగురాయి, సిల్వ్వాటు అభ్రకగనుల వద్ద పడిఉన్న గుట్టలలో విరివిగా దొరుకును. వీటితో కూడిఉన్న రాగి ఖనిజనిధులు నెల్లూరు జిల్లాలో గిరిమేన పేట, దుత్తాలూరు, ఉదయగిరి వద్ద ఉన్నవి.

విశాఖపట్టణం జిల్లాలో కాశీపట్నం ప్రాంతంలోని అపకైటు-మాగ్నకైటు-వర్మిక్యులైటు తూర్పుకనుమల ఒండురాళ్ళసమూహపు తూనాన్య-నైరుతి తీరుకు అడ్డంగా ఉండినందున, ఈ కాలానికి చెంది ఉండవచ్చు.

నెల్లూరు ప్రకాశం కంకంప్రాంతంలో అప్పుడప్పుడు అభ్రకపు చీలికరాయిలో వేడి ఒత్తుడుల ఒడుదుడుకులకు పుట్టిన గార్నెటు, కోరండం, కయనైటు ఈ కాలానికి చెందినవే.

రామగిరి బంగారునిధులు, 160 కోట్ల ఏండ్లనాటి.కాలంలో ఏ ఏ ఖనిజ నిధులు ఏర్పడ్డాయో, ఎలా రూపొందాయో, తెల్సుకొందాం. నెల్లూరు అభ్రక నిధులు పుట్టినతరువాత ఏర్పడ్డ చీలిక రాళ్ళు తక్కువ మార్పుచెంది ఉన్నవి అనంతపురం జిల్లాలోని రామగిరి—పెనుగొండ ప్రాంతపు బంగారు నిధులు ఈ తక్కువరకం చీలిక రాళ్ళను చొచ్చినపలుగురాతి తూనెలలో ఉన్నవి.

తక్కువరకం చీలికరాళ్లలో ఇనుప ఖనిజ నిధులు అనంతపురం జిల్లాలో ఓబలాపురం, సిద్దాపురం, మలపంగడి వద్ద,కరీంనగరుజిల్లాలోచందోలిఎర్రపల్లి వద్దఆదిలాబాదుజిల్లాలో చిత్యాల,కల్లెడ, దస్తురాబాదు, రేబనపల్లెవద్ద, ఉన్నవి. ఒంటుగా ఏర్పడ్డ ఇనుపఖనిజ పదార్థం ఒడుదుడుకులకాలంలోమార్పుచెందినది.

విశాఖపట్టణం జిల్లాలో బొర్రావద్ద పాలరాతి నిధులు తూర్పు కనుమల ఒండురాళ్ళలో పట్టెలుగ ఉన్నవి. వీటిని అగ్ని రాతి చొంపులుగ కూడా భావించారు. వీటికి, నల్లరాళ్ళకు, హద్దు వద్ద ఏర్పడ్డఖ్ల, బ్లాగోపైట్‌అభ్రకం160 కోట్ల ఏండ్ల కాలగమనాన్ని సూచించింది.

ఆంధ్రప్రదేశపు - దక్షిణాసియ

నడింపల్లి వి. బి. యస్. దత్తు

శ్రీ ముద్రామాయణ మధురస నిష్యందిని-12

శివస్వరూపవివేచన

ఇతర దేవతలకు మానవుని బోలిన దేహకల్పన జేసిన పూర్వ ఋషులీ శివ స్వరూపమును లింగరూపమున నేల ఏర్పరచిరో కొంత వివరీకరింతును. ఈ సందర్భమున అదిశంకరుల సౌందర్య లహరీ స్తోత్రమును "త్వదన్యః పాణిభ్యా మభయవరదో" అను శ్లోకము స్ఫురణకు దెత్తును. ఇచ్చట పార్వతి. ఇతర దేవతలవలె, తన చేతులందు అభయవరదాది ముద్రలేల దాల్చదో శంకరులొక కవనీయ కారణము జూపిరి. అట్లే శివమూర్తికిని స్వరూపము ఏల (అర్చనమయమున) లేరో మనమును పరిశీలించినచో [శివపురాణమున జెప్పిన మునిపత్నుల పాతివ్రత్యభంగ మొనర్చబోయి శివుడు శాపమొందిన కథ గాక] మరొక సమంజస కారణము గన్పట్టును.

ఓషధీ విజ్ఞాన పరముగా అమృత స్వరూపమును జూపుటకే శివునికి లింగ రూపమును, పార్వతికి యోనిరూపమును అర్చ దార్చనికులు గల్పించిరి. "యోని స్త్రీణాం భగస్థానే తామ్రమేకే పరిజపేదివ" యను నిఘంటూక్తియు, "తద్రసం పారదం దివ్యం మృత్యు దారిద్ర్య నాశనం" అను వైద్యశాస్త్రోక్తియు దేనిరీతో భాగమును [గంధక] తామ్ర రూపమునను, శివ వీర్యమును పారద రూపమునను ప్రకటించియున్నవి. శివ శిరో భూషణమగు గంగా శబ్దమునకు నట్లే లభ్యాకు వత్రము, గంగ సిందూరము. అభ్రకమగు నాగశబ్దమునకట్లే ప్రసిద్ధలోహమును,విషమును బలరక్షనీయమునఅర్థస్ఫురణ గల్గుటకేదులగును. అట్లగుచో నీ రూపకల్పన యందే అమృత విద్యారహస్యమును పూర్వులిమిడ్చి యుండుట స్పష్టమేయగును. ఓషధీ విజ్ఞానవిజృంభణ గుటయు, ప్రస్తుత త్యాగ లక్ష్మి మవ్యవతరింపవలనుగామియు నీ విషయము నిట విరమించి, వివరించు భారము శాస్త్రకోవిదులందుంతును.

ప్రస్తుత అత్యము హృదయ కమలమున విస్తృతపరచుకొని [ప్రత్యేక యోగ మార్గమున ప్రాణాయామ సాధన వలన] ప్రాణత్రాణ మొనర్చు కొనుట కనువగు అర్థము వీరూపకల్పన సూచించు నాయను పరిశీలన.

వేద మంత్రములందు "వాయు వికారాత్మకం శరీరమ్" అను వాక్యము గన్పట్టును. ప్రాణికి వాయువొక్క అవసర మెంతగలదో వివరింప బని లేదు.

జ్ఞాత్వత్వము సాధింప నెంచిన మానవులే వాయువుద్వారానే తమ దేహమునకు గావలసిన పోషక పదార్థములను గ్రహింతురు. గాలుసనే వాయుజీవులై తపస్సు జేసి అను మాట లోకోక్తిగా వెలసినది. వారు తమ శరీరమునగల శ్వాసావయములను,

పి. వి. ఆర్. రావు

జీర్ణావయములను వాయు మండలము లొని పోషక పదార్థములను గ్రహింపశక్తి గలిగిగా నలవరచుకొని, జలముల ద్వారా, సూర్యరశ్మి ద్వారా ప్రాణధారణ శాస్త్రతత్వమును సాధించుకొను [కిరణ జన్యసం యోగ క్రియ మనబోలిన] ప్రక్రియయే "అమృతవిద్య".

వాయుమండల మధ్యమున గల పోషక పదార్థములను ప్రాణులు యథాతథముగా, సూటిగా గ్రహింప నేరవు [వృక్షముల సహాయముననే స్వీకరింపగలవు] గాన-మానవులిట్లు గ్రహించుట సాధ్యమా యనుటకు ప్రస్తుత విజ్ఞాన శాస్త్రమున సమాధానము లభించిన్నది. పరిశోధన ఫలితముగా భవిష్యత్తే ఇందలి సత్యమును నిర్ణయింపవలయును. వాతాహారియగు సర్పము, జలస్థాయి యగు తత్వమును దీర్ఘజీవులని యంగీకరించిరి. ప్రకృత శాస్త్రము వాయువులు ప్రాణధారణకు ప్రధాన స్థావములని పోషించును.

గాయత్రియందు వాయు ప్రస్తావనయును, బ్రహ్మేయ బ్రాహ్మణమున దేహాంతర్గత దశవిధ వాయువుల కార్య నిర్వహణమును మున్నే వివరీకరించుకొంటిమి. రుద్రాధ్యాయమున వాయు ప్రస్తావనగల భాగములను, మరల పరిశీలించి, వాయు ప్రాముఖ్యతను పునః ప్రమాణీకరించుకొందుము.

సాధారణ మానవులు, ఆహారము తీసుకొని దానిని శరీరములోని వివిధ భాగములలో ఛిన్నాభిన్నముజేసి, సారభాగమును స్వీకరించి, (అసారమును విసర్జించి) సారమితమైన శక్తిలో కొంత శరీర కార్యనిర్వహణకి మరికొంత దేహవృద్ధికి వినియోగించుకొనుచున్నారు. అసాధారణ మానవులైన యోగులు [సిద్ధపురుషులు] ఆహార విహారాదుల క్రమపరచుకొని "సమాధిస్థితి"యందుండి, కార్యక్షేత్రాల్యాదివిత్తుల కతీతులై ఆయుర్వృద్ధి జేసుకొనగల్గుదురు. అందు కనుకూలించు "వాయువు"ను కల్పించుకోగల్గుదురు.

[జీవితమునకు మూలమైన ప్రాణశక్తి అత్యంతాధునిక పరిశోధనల వలన ఒక రకమైన ప్రోటీన్లలోగాని ప్రసరింపలేని గమనింపబడియున్నది. ప్రోటీనులు హైడ్రోజన్, కార్బన్, ఆక్సిజన్, నైట్రోజన్, మరి కొన్ని యితర మూలక పదార్థములచేరి ఏర్పడుతవి. కిరణజన్యసం యోగ క్రియ వలన వృక్షములలో ఏర్పడు అతి పవిత్రమైన పదార్థము (క్లోరోఫిల్) మెగ్నీషియమ్. పోర్ఫైరిన్-వత్రజని వాయువులో గలిసి ఏర్పడిన పదార్థము. ఈ విషయములు వాయువుల ప్రాధాన్యత వివరించుట కిట నుదాహరించితిని. ఆధునిక వైజ్ఞానిక శాస్త్ర రీత్యా - ఈ మృత్యుంజయ సంభవానంతవమములను వివరించుటకై, స్థలాంతరమున మరికొంత వర్ణ జరినివుడు మరికొన్ని వివరములు సందర్శింతును.]

మరల నొక పర్యాయము గతి ప్రక్రమణముల విషయ సారాంశము జ్ఞప్తి యందుంచుకొని. [మా రుద్ర విద్య రుద్రుని మూర్తి స్వరూపమును [వ్యక్తి రూపమును] గమనింతము. ఈసమిత చర్చించునది రుద్రాధ్యాయమునగాన అట జెప్పబడిన మృత్యుంజయ రూపము ననుసరించి ఆ శివుని లోకానుగ్రహకరములగు అయుధములు [అసంఖ్యాకములున్నవి.]

"శాంతం పద్మాసనస్థం శశధర
మకుటం పంచవక్త్రం త్రినేత్రం
శూలం వజ్రంచ ఖడ్గం పరశు
మభయదం దక్షభాగే వహంతమ్
నాగం పాశంచ ఘంటాం ప్రళయ
హుతవహం సాంకుశం వామభాగే

(మిగతా 4వ పేజీలో)

'సినీ హెరాల్డ్' పాఠకులకు

సంక్రాంతి శుభావకాశం

ఆంధ్రప్రదేశ్ మారుమూల గ్రామాలనుంచి కూడా "సినీహెరాల్డ్" ఏజన్సీకోసం పలువురు మాకు ఉత్తరాలు వ్రాస్తున్నారు. అయితే, రైలు, బస్సు సౌకర్యాలు సరిగాలేని గ్రామాలకుగాని స్వల్పసంఖ్యలో పత్రికలు వెళ్ళించుకోదలచిన ప్రదేశాలకుగాని మేము నేరుగా ఏజన్సీ ఇచ్చినందువల్ల ఏజంటుకుగాని, మాకుగాని వ్యాపార ప్రయోజనం లేకపోగా వ్యయప్రయాసలు, జాప్యాలు ఎక్కువవుతాయి. ప్రవాసాంధ్రులు విశేషంగా ఉంటున్న సుదూరప్రాంతాల నుంచి కూడా "సినీహెరాల్డ్" కోసం అభ్యర్థనలు మాకు చేరుతున్నాయి. అయితే మొత్తంమీద పాఠకులందరికీ సౌకర్యంగా ఉండేట్లు నేరుగా "సినీహెరాల్డ్" చందాదారులుగా చేరేవారందరికీ ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెడుతున్నాం.

ఆనంద చిత్రయాత్ర పథకం

"సినీహెరాల్డ్" కార్యాలయానికి నేరుగా సంవత్సర చందా రు 40/- మీరు మనియార్డరు ద్వారా పంపితే వచ్చే జనవరి మూడో వారంలో నిర్వహించే లక్కీ డ్రాలో మీ మనియార్డరు కూపన్లన్నీ చేర్చుతాం. ఈ లక్కీ డ్రాను వినియోగించుకోదలచినవారు ఈ రోజు నుండి వచ్చే సంక్రాంతి పండుగ అనగా 14-1-1977 నాటికల్లా నా మా కార్యాలయానికి రు 40/- సంవత్సర చందా మనియార్డరు ద్వారా అందజేయాలి. 16-1-77 ఆదివారంనాడు లక్కీ డ్రా తీయబడుతుంది. ఫలితాలను గెలుపొందినవారికి వెంటనే తెలియజేస్తాం.

ప్రయోజనాలు

ఈ లక్కీ-డ్రాలో గెల్చిన 15 మందికి జనవరి ఆఖరులోగా రానుపోను మా ఖర్చులపై ఆహ్వానించి మూడురోజులు హైదరాబాదులో వారికి ఆతిథ్యం ఇచ్చి నగరంలోని అన్నపూర్ణా స్టూడియో, రామకృష్ణా సినీ స్టూడియో, (శ్రీ) నారథి స్టూడియో, నిర్మాణంలో ఉన్న భాగ్యనగర్ స్టూడియోలకు తీసుకువెళ్ళి (శ్రీ) అక్కినేని నాగేశ్వరరావు, (శ్రీ) ఎన్.టి. రామారావు మున్నగు మీ అభిమాన కథానాయకులను ఇతర కళాకారులను పరిచయం చేయించడమేకాక నగరంలోని వివిధ దర్శనీయ స్థలాలను కూడా చూపించి పంపుతాం. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన 15 మందిలో ఎవరైనా ఈ ఆనంద చిత్రయాత్రకు ఇష్టంలేనివారుంటే, ఆ విషయం తెలియపరచినట్లయితే, వారికి ఇందుకుబదులు ఒక H.M.T. వాచీ కానుకగా అందజేస్తాం.

ఒకవేళ ఈ డ్రాలో మీరు, గెలిచే 15 మందిలో ఒకరు కాకపోయినప్పటికీ మీకు ఎటువంటి నష్టమూ ఉండదు. మీరు కట్టిన చందా విలువకు 1-2-77 నుంచి సంవత్సర కాలమూ మీ యావత్తు కుటుంబమూ చదివి చిత్రపరిశ్రమ విశేషాలు తెలుసుకోడానికి వీలుగా "సినీహెరాల్డ్" నేరుగా మా కార్యాలయం నుండి మీ ముంగిటికి చేరుతుంటుంది. మధ్యలో ఆయా సందర్భాలకు "సినీహెరాల్డ్" ప్రచురించే ప్రత్యేక సంచికలుకూడా అదనపు ఖర్చులేకుండా మీకు లభిస్తాయి.

ఈ లక్కీ డ్రాకు ఎటువంటి ప్రవేశరుసుమూ లేదు. మనియార్డరుద్వారా రు. 40/లు సంవత్సర చందా నేరుగా మీ కార్యాలయానికి కట్టిన ప్రతివారూ ఈ లక్కీ డ్రాలో చేరుతారు.

అడ్రసు: సర్క్యులేషన్ మేనేజర్

సినీ ఓం హెరాల్డ్, పంజగుట్ట, రాజ్‌భవన్‌రోడ్డు, హైదరాబాద్-4 [ఏ. పి.]

మరువకండి: మీ చందా మొత్తం మాకు 14-1-77లోగా చేరాలి.

ఈ సంక్రాంతి శుభావకాశాన్ని వినియోగించుకొని

భాగ్యనగరంలో ఆనంద చిత్రయాత్రకు సంసిద్ధుల

నిష్పాక్షిక కోణంనుండి విశ్వనాథ

డాక్టర్
ఇ. ప్రభాకర రావు

ఈ రోజుల్లో ఏం వ్రాస్తే "మహాకవి" అవుతారు? ఎంత పరిమాణంలో వ్రాస్తే "మహాకవి" అవుతారు అనేవి తరచు వినవచ్చే తర్కాలు ఏదో మార్పు వస్తున్నపుడు, మార్గాలు వేరైనపుడు ఒక్క కవిత్వంలోనేకాదు ఇలాంటి సందేహాలు, ఇతర విషయాల్లో కూడా తప్పకుండా వస్తూంటాయి. ఎలాచ్చి మనతెలుగు వాళ్ళు దేవ్వీ రాజకీయ తర్కాల్లోంచే చూడడం అలవాటు చేసుకున్నవాళ్ళు. ఆ మాటకు వస్తే రాజకీయాల అనురాగం లేకుండా ఎవరూ నలుగు బయటకు తుళ్ళుకోలేదు, ఆ వాసనలు, పోగొట్టుకోలేనివారు ఆ వాసనల్ని అన్నింటా అంటిస్తారు.

విశ్వనాథ వారు గతించారు. పుట్టిన వారు గిట్టక తప్పదుకదా! ఈ మాట అంటే ఏదాంతమని? భాగ్యవతుడని అంటారేమో ఏమైనా భావపడ్డనేది ఎవరికైనా తప్పదని. అధునికుడైనా, ధనికుడైనా, సంప్రదాయవాది అయినా, సంప్రదాయంలేనివారు అయినాసరే, ఎవరయినా అంగీకరించవలసిందే. అయితే, కొందరివాదు కూడా వివాదాలను రేకెత్తిస్తుంది. విశ్వనాథవారు మరణించిన క్షణాలు కూడా పోలేదు వారి సాహిత్య పరిశీలనపేర జరిగిన సమావేశంలో ఉద్దండులు వారి సాహిత్యాన్ని ఏకిపారేసారు. నార్లవారు ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు. వారికలం ఎంత పదునైందో వాళ్ళు అంటే త్రివ్రమైంది. నార్లవారు వేసిన ప్రశ్నలు తార్కికంగా ఎంతోగొప్పగా కనిపిస్తాయి. విశ్వనాథ గొప్పవాడు కాదనటానికి నార్లవారు చేసిన వర్గీకరణ ఇలా ఉన్నది:

"విశ్వనాథకన్నా గొప్పకవులు—
గురజాడ, శ్రీశ్రీ, కృష్ణశాస్త్రి, నాయని,
విశ్వనాథకన్న గొప్ప నవలారచయితలు,—
బుచ్చిబాబు, ఉన్నవ, గోపీచంద్,
రావికొండ,
విశ్వనాథకన్న గొప్పకథారచయితలు—
శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రి, కొడవటిగంటి,
విశ్వనాథకన్న మంచి తెలుగునుడికారం ఉన్నవారు,
గురజాడ, త్రిపురనేని, ఏటుకూరి."

విశ్వనాథ రామాయణంకన్నగొప్పది శాస్త్రిరామాయణం, వేయిపడగలలో కుల వ్యవస్థను సమర్థించారు, శ్రీ విద్యను నిరసించారు.

శాతవాహనులకాలంలో తెలుగు భాష ఉన్నాడు, బౌద్ధులు, తమపక్షులలో నక్కులనుండేవాడు. మొదలైనవి.

నిజమే, విశ్వనాథ ప్రగతివాదికాదు. అయితే ఆయన కవులందరిలోకి గొప్పవారు కాదన్నా గొప్ప కవులలో ఒకడు అందరికన్న గొప్ప నవలారచయితా, కథా రచయితాకాకున్నా అటువంటి గొప్పరచయితల్లో ఒకడు, తెలుగు నుడికారాన్ని తీర్చిదిద్దినవాడు కాకున్నా, తనదైన ఒక ప్రత్యేక బాణీని, రచనా పద్ధతిని, సృష్టించుకొన్నవాడు, వెరసి ఆయన తెలుగు సాహిత్యంపై ప్రత్యేక ముద్ర వేసినవారు.

ఇదికాదు, అదికాదు, ఇలాకాదు అలాకాదు అని చెప్పతంకన్నా ఆయన కొందరికి గిట్టని సనాతనవాది అనడం సత్యం. ఆవాదంలో అందెవేసినచేయి, ఆ వాదనకు పరిపుష్టిని చేకూర్చేందుకు నిరంతరంగా రచనలు సాగించిన వారు, ఆ మార్గం తప్పుడు మార్గమయితే ఆ భావం పేరు లేకుండా పోతుంది. ఆ మార్గం ఉంటుందనే విశ్వాసంతో ఆయన వ్రాసారు, అయితే అనుసరించిన మనం వ మా ణం గురించి శాస్త్రవాలను మననం చేసుకోవాలి. దేశంలో, జాతిలో కులవ్యవస్థ పోయిందా! దేశంలో జైన, బౌద్ధ మతాలకు, శైవ, వైష్ణవ మతాలకు తీవ్ర సంఘర్షణ వచ్చినప్పుడు, ఉత్తమ సాహిత్యం ఉద్భవించింది. ఆ మతాలు అడుగంటి పోయినా, ఆ సాహిత్య ప్రభావం భాషాపరంగా సాహిత్య వివేచనాపరంగా సమకాలీన సాహిత్యం పరతూ ముద్రవేసింది.

అయినప్పుడు ఈ దేశంలో సాహిత్యం "మ" సంపన్నం కావడానికి, భావన, కవి వ్రతిపాదిత సిద్ధాంతం ఉపాలంబనమే అ య్యి, అంతప్రాముఖ్యం లేకుండాపోయి సాహిత్యం, దాని ప్రభావం నిలుస్తున్నదికదా: కవి, పండితుడు, కథకుడు, నవలా రచయిత, నాటక కర్తఅయిన విశ్వనాథ ప్రభావం ఆ పరతైనా తెలుగు సాహిత్యంపై ఉంటుందికదా!

విశ్వనాథ సాహిత్యంపై సమగ్ర పరిశీలన జరగాలని శ్రీ సి. వి, మండలి వంటివారు కూడా అన్నారు. 20 సూత్రాల ప్రసక్తితెచ్చి, ఒకళ్ళను ఇరుకున పెట్టాడంకోసం, రాజకీయమా శ్రీ నారాయణరెడ్డి దాకలి ప్రసక్తి దేనికి? అభ్యుదయం తెస్తున్నాం నవోదయం కాంక్షిస్తున్నామనే వారు విశ్వనాథ లేకుంటే ప్రపంచమే తల క్రిందులవుతుందని ఎలా అన్నారన్న ప్రశ్న ఎందుకు? వారు అలా ఎక్కడైనా అన్నారా? ఎవరు పోయినా ప్రపంచం తలక్రిందులు కాదని అందరికీ తెలుసు.

ఎంత కాదన్నా ఈ రోజుల్లో రాజకీయాలు మాట్లాడుతున్నాం, రాజకీయాలు వ్రాస్తున్నాం. రాజకీయాలు భోంచేస్తున్నాం రాజకీయాల వ్రవృత్తి జీవితం గడుపుతున్నాం కవులైనా, సంపాదకులైనా, సంపాదకులే, అందువల్ల నార్ల వారి ఈ విమర్శకు పత్రికా రాజకీయాలు కారణమైనాయని విమర్శకు లెవరైనా అంటే నార్లగారు ఏమంటారు? విశ్వనాథపట్ల నార్లగారికి ఉన్న అభిప్రాయం అందరికీ తెలిసిందే, తెలుగు వాతావరణానికి, సమాజానికి నష్టంకలిగించే వి ఎన్నింటిని మనము పరోక్షంగా సమర్థించడం లేదు. నేటి సినిమాలను అభిషేపించినా మనల నడిపే పత్రికలలో, అపచోటు చేసుకుంటున్నాయి. వాటి మనుగడకు అవే ఆధారం అవుతున్నాయి. వాటి ప్రభావమూ అంతే. సాహిత్యం కూడా అంతే, ఎవడికోసం వాడు వ్రాసుకుంటున్నాడు. ఎవడి కాపత్రయం కోసం వాడు విమర్శిస్తున్నాడు వెరసి ఈ జనరేషన్‌పై సగటు ప్రభావాన్ని మొరటుగా వేస్తున్నాడు,

విశ్వనాథ రచనలలో 20.సూత్రాలు లేవు రాజ్యాంగం మార్పునకు, సంబంధించిన ప్రగతికరమైన మార్పులులేవు, అయితే అవిలేని సాహిత్యాన్నంతా నిషేదించినప్పుడు, నేడు కవులు, రచయితలు, అయినవాళ్ళు ఎక్కడ నిలుస్తారు? 20సూత్రాలు, 5సూత్రాలు, పాటించదలచినవారు విశ్వనాథకుమైళ్ళ దూరంగా ఉండాలన్నాడు. విశ్వనాథ రచనల్లో ఏది చెప్పినప్పటికీ 25సూత్రాలలో కొన్నింటిని జీవితంలో ఆచరించారు. కాని, సమాజానికి అంకితమైనామని, కులమతాలు సమానమని, చెప్పే కొందరు అగ్రకులాలపై ద్వేషాన్ని కలిగి నిన్నటిదాకా, తమలోపని చేస్తున్నవారిని సహితం ఏదో నెపంతో వారు చేస్తున్న ఉద్యోగం నుండి తొలగించడం, లేదా వెళ్ళిపోయేట్లు చేయడం జీవితానుభవంలో చేసిన విషయమా? ఇవన్నీ కవిత్వంతో లంకె పెట్టాలా?

బోయిభీమన్నగారిని కూడా ఉపన్యాసంలో ప్రస్తావించారు. హరిజనుడై ఉండి, అంటరానితనాన్ని సమర్థించిన విశ్వనాథను ఎలా మెచ్చుకున్నారని ఆరోపణ. కొందరు కులాలు ఉండరాదని చెప్పుతూ, తమకన్న ఉన్నత కులంవారిని దూషిస్తూ, తక్కువ కులాలవారిని తూనడిస్తారు, నియోక్రేస్టలిజం, నియోహ్యూమరిజంవంటి తత్వమే ఈ నియోక్యాస్టిజం, వీళ్ళు కులాలు కూడదని బాహాటంగానే వీరావేశం చూపుతుంటారు. కాని అంతరంగా తమకులాల "కన్సాలిడేషన్‌కు" చేయవల్సినదంతా చేస్తారు. ఇది రాజకీయాల ప్రభావం కావచ్చు, మరేదైనా కావచ్చు. కాను హరిజనుడు, కవి, అయిఉండి. మరోకవిని గౌరవించే స్వభావం పెంచుకునే హృదయం ఉన్నదంటే,భీమన్న సంయమనం గొప్పదనే చెప్పాలి. వీరావేశంకన్న, వివేకంతో కులాల నిర్మూలించవచ్చన్నదే భీమన్న గారి అభిప్రాయమై ఉంటుంది. అందువల్ల ఆయనకులంవల్ల ఎవరికైనా కష్టం లేకుండాపోయి సాహిత్యం, దాని ప్రభావం నిలుస్తున్నదికదా: కవి, పండితుడు, కథకుడు, నవలా రచయిత, నాటక కర్తఅయిన విశ్వనాథ ప్రభావం ఆ పరతైనా తెలుగు సాహిత్యంపై ఉంటుందికదా!

విశ్వనాథ సాహిత్యంపై సమగ్ర పరిశీలన జరగాలని శ్రీ సి. వి, మండలి వంటివారు కూడా అన్నారు. 20 సూత్రాల ప్రసక్తితెచ్చి, ఒకళ్ళను ఇరుకున పెట్టాడంకోసం, రాజకీయమా శ్రీ నారాయణరెడ్డి దాకలి ప్రసక్తి దేనికి? అభ్యుదయం తెస్తున్నాం నవోదయం కాంక్షిస్తున్నామనే వారు విశ్వనాథ లేకుంటే ప్రపంచమే తల క్రిందులవుతుందని ఎలా అన్నారన్న ప్రశ్న ఎందుకు? వారు అలా ఎక్కడైనా అన్నారా? ఎవరు పోయినా ప్రపంచం తలక్రిందులు కాదని అందరికీ తెలుసు.

ఎంత కాదన్నా ఈ రోజుల్లో రాజకీయాలు మాట్లాడుతున్నాం, రాజకీయాలు వ్రాస్తున్నాం. రాజకీయాలు భోంచేస్తున్నాం రాజకీయాల వ్రవృత్తి జీవితం గడుపుతున్నాం కవులైనా, సంపాదకులైనా, సంపాదకులే, అందువల్ల నార్ల వారి ఈ విమర్శకు పత్రికా రాజకీయాలు కారణమైనాయని విమర్శకు లెవరైనా అంటే నార్లగారు ఏమంటారు? విశ్వనాథపట్ల నార్లగారికి ఉన్న అభిప్రాయం అందరికీ తెలిసిందే, తెలుగు వాతావరణానికి, సమాజానికి నష్టంకలిగించే వి ఎన్నింటిని మనము పరోక్షంగా సమర్థించడం లేదు. నేటి సినిమాలను అభిషేపించినా మనల నడిపే పత్రికలలో, అపచోటు చేసుకుంటున్నాయి. వాటి మనుగడకు అవే ఆధారం అవుతున్నాయి. వాటి ప్రభావమూ అంతే. సాహిత్యం కూడా అంతే, ఎవడికోసం వాడు వ్రాసుకుంటున్నాడు. ఎవడి కాపత్రయం కోసం వాడు విమర్శిస్తున్నాడు వెరసి ఈ జనరేషన్‌పై సగటు ప్రభావాన్ని మొరటుగా వేస్తున్నాడు,

విశ్వనాథ రచనలలో 20.సూత్రాలు లేవు రాజ్యాంగం మార్పునకు, సంబంధించిన ప్రగతికరమైన మార్పులులేవు, అయితే అవిలేని సాహిత్యాన్నంతా నిషేదించినప్పుడు, నేడు కవులు, రచయితలు, అయినవాళ్ళు ఎక్కడ నిలుస్తారు? 20సూత్రాలు, 5సూత్రాలు, పాటించదలచినవారు విశ్వనాథకుమైళ్ళ దూరంగా ఉండాలన్నాడు. విశ్వనాథ రచనల్లో ఏది చెప్పినప్పటికీ 25సూత్రాలలో కొన్నింటిని జీవితంలో ఆచరించారు. కాని, సమాజానికి అంకితమైనామని, కులమతాలు సమానమని, చెప్పే కొందరు అగ్రకులాలపై ద్వేషాన్ని కలిగి నిన్నటిదాకా, తమలోపని చేస్తున్నవారిని సహితం ఏదో నెపంతో వారు చేస్తున్న ఉద్యోగం నుండి తొలగించడం, లేదా వెళ్ళిపోయేట్లు చేయడం జీవితానుభవంలో చేసిన విషయమా? ఇవన్నీ కవిత్వంతో లంకె పెట్టాలా?

బోయిభీమన్నగారిని కూడా ఉపన్యాసంలో ప్రస్తావించారు. హరిజనుడై ఉండి, అంటరానితనాన్ని సమర్థించిన విశ్వనాథను ఎలా మెచ్చుకున్నారని ఆరోపణ. కొందరు కులాలు ఉండరాదని చెప్పుతూ, తమకన్న ఉన్నత కులంవారిని దూషిస్తూ, తక్కువ కులాలవారిని తూనడిస్తారు, నియోక్రేస్టలిజం, నియోహ్యూమరిజంవంటి తత్వమే ఈ నియోక్యాస్టిజం, వీళ్ళు కులాలు కూడదని బాహాటంగానే వీరావేశం చూపుతుంటారు. కాని అంతరంగా తమకులాల "కన్సాలిడేషన్‌కు" చేయవల్సినదంతా చేస్తారు. ఇది రాజకీయాల ప్రభావం కావచ్చు, మరేదైనా కావచ్చు. కాను హరిజనుడు, కవి, అయిఉండి. మరోకవిని గౌరవించే స్వభావం పెంచుకునే హృదయం ఉన్నదంటే,భీమన్న సంయమనం గొప్పదనే చెప్పాలి. వీరావేశంకన్న, వివేకంతో కులాల నిర్మూలించవచ్చన్నదే భీమన్న గారి అభిప్రాయమై ఉంటుంది. అందువల్ల ఆయనకులంవల్ల ఎవరికైనా గిట్టనివాడేమోకాని అయినకు గిట్టనివారంటూ లేక పోవడం గౌరవించదగ్గ విషయం విశ్వనాథను గౌరవించినందుకు భీమన్న ఇతరులకన్నా ఎదిగిపోయారంటే ఆశ్చర్యమేముంది.

ఇరవై సూత్రాలు, రాజ్యాంగంలో మార్పులు, ఆచరణకోసంగాని, కవిత్వాలకోసం తత్వాలకోసంగాదు, అవి లేకుండా అందంగా ఆకర్షణీయంగా కవిత్వం చెప్పవచ్చు, రచనలు చేయవచ్చు—వాటిని జీవితంలో ఆచరించి ఆనందాన్ని కలిగించవచ్చు. అవి అందంగా కవిత్వంలో చెప్పినంత మాత్రాన ఒరిగే సామాజిక ప్రయోజనం కూడా లేదు.

వేయిపడగలు సమాజాన్ని వెనక్కు నడిపించేసవల అన్నారు. అందులో కులవ్యవస్థా సమాజం ప్రతిబింబించినంత మాత్రాన ఆదేశపూర్వకం కాదుగదా! పీది అపునన్నా కాదన్నా సంపాదకీయాలు స్వయంగా వ్రాసే కొందరు సంపాదకులను పదిలేస్తే 2 లక్షల పుటలు వ్రాసిన రచయిత విశ్వనాథతప్ప మరొకడులేడు సమకాలీన రచయితలలో అన్ని ప్రక్రియలలోనూ తెలుగులో వ్రాసినవాడు, అతనొక్కడే.

భజనపరులను, ఎవరికి వారే సృష్టించుకున్నారు. అది నేటి సమాజంలో జీవితవిధానం అయిపోయింది. సాహిత్యంలో మరీను మన సంస్థలలో యితరులను చేరనిస్తాడా, అదీ అంటే, ఈ రోజుల్లో పత్రికలు చూడండి. ప్రచురిస్తున్న మేటరును, సంబంధించిన వారి కథలు గేయాలు విమర్శలు మాత్రమే అచ్చవుతుంటాయి. చివరకు సంపాదకలేఖలుకూడా అంతే.

విశ్వనాథ రామాయణంలో ప్రతి పేజీకి తప్పుడు చూపిస్తామన్నారు, ఒక విమర్శకులు. ఇది కొత్తది కాదు. ఈయన "కల్పవృక్షం"పై సమగ్ర విమర్శవ్రాసి, లోకానికి చాటుతిగిలే. విశ్వనాథరన్నా ఈ విమర్శకుడే గొప్ప అని చెప్పేయత్నం చేయవచ్చు, ఏమైనా సాహిత్య విమర్శ కక్షిలో జరవకూడదని ఆ విమర్శకునికి తెలియదా?

విశ్వనాథ రామాయణానికి జ్ఞానపీఠ అవార్డు వచ్చింది. కన్నడంలో పుట్టప్ప రామాయణ దర్శనానికి వచ్చింది. పీప్పు రామాయణం వ్రాసి, దేశాన్ని ఎప్పుడేల మైక్కు చెమర్కి, ఏడిపెళ్ళినట్టు? అలా అయితే వారికీ అవరణ దేనికి? ప్రతి విషయాన్ని 20 సూత్రాల కొలమానంలో, కొలవాలని, ఎవరి మీదో బురద చిమ్మాలనే ఆలోచన మానుకుంటే-మన సమాజం వాస్తవస్థితి ఏమిటో? అర్థమవుతుంది.

సనాతన ధర్మాన్ని ప్రతిపాదించాడనే విశ్వనాథ రచనంపై అయనమరణానంతరం "ఆరాధన" పేరుతో విచారణ సాగించినట్టున్నది కొందరి వీరావేశం.

జీవన సంగ్రామం

కథానిక

జె. మదన్ రావ్

రైలు ఏదో స్టేషనులో ఆగింది. సుధీర్ బయటకు కిటికీలోంచి తొంగి చూస్తున్నాడు. చాయిలమ్మేవాళ్ళు ప్రయాణీకులకు టైతన్యంకలిగిస్తుంటే, న్యూస్‌పేపర్లు కొందరికి ఆలోచనలు కలిగిస్తుంటే, మరికొందరికి పోజులు కొట్టడానికి సహకరిస్తుంటే, కూలివాళ్ళు సోమరులకు సుఖాన్నిస్తుంటే, గమ్యత్తుగా చూస్తూ "పాపం! కష్టపడి సంపాయిస్తున్నారు" అనుకుంటున్నారు. స్టేషనంత గందరగోళంలో మునిగి తేలుతుంది. గంటల తరబడి ఎదురుచూసి తర్వాత వచ్చిన రైలులోకి అందరూ ఆత్రుతతో, అదుర్దాగా, వింతగా కిటికీల్లోంచి ఆశగా తొంగిచూస్తూ ముందుకు కదిలిపోతున్నారు. ఇంత పెద్ద ప్రపంచంలో సరిగా కూడు, గుడ్డా దొరకక నానా అవస్థలు పడుతున్నా, ఆ చిన్న ప్రపంచంలో జానెడుచోటు కోసం వెర్రిగా తాపత్రయపడటం దేనికో!!

ఇదంతా చూస్తున్న సుధీర్ కళ్ళు సడన్‌గా ఒకతనిపై ఆగిపోయాయి. అతని పెదవు గతపుటలను త్వరత్వరగా పరిశీలిస్తున్నది. అతను దగ్గరయాడు ఒకచోట పుట ఆగిపోయింది. "నమస్కారం సార్! ఎందాకా వెళ్తున్నారు రండి చోటుంది" అన్నాడు. అతను ఎక్కివచ్చి సుధీర్ ప్రక్కన కూచుండి ఊపిరి పీల్చుకున్నాడు. సుధీర్ అతని ముఖంలో తొంగిచూశాడు. పాలిపోయిన ముఖం, జ్యోతిలావుండి కాంతిలేనికళ్ళు అతన్ని చూస్తుంటే యేదో మార్పువచ్చినట్లు కనిపిస్తుంది. జీవితంలో ఢక్కామొక్కీలకు గురిఅయినట్లు అగపిస్తున్నాడు. కాని అనాటి తహసీల్దార్ రామారావు వేరు. ఈ మనిషి వేరు. అతను మౌనంగా ఏదో ఆలోచనలో మునిగి వున్నాడు. కాని ఆ ఆలోచనే బోటును బాగెరు చేసుకోవడానికి ఏ మాత్రం ప్రయత్నంలో లేదు. అతన్ని చూస్తుంటే సుధీర్‌కు విచిత్ర మనిపించింది. ఒక్కసారి సుధీర్, రామారావు సహచర్యంలో నేర్చుకున్న బ్రతుకు దారి నాంది, ఆరోజు అతని మదిలో మెదిలింది.

అతనికి క్రొత్తగా ఉద్యోగంలో చేరిన రోజులు, తమఆఫీసరుప్రాణుడు. లంచగొండి అని అప్పటికి తెలిసిపోయింది. కాని తనకు సమ్యబుద్ధి కాలేదు నమ్మలేదు కూడా. తనను ప్రేమగా చూచేవాడు. తప్పులు చేస్తే సరిదిద్దేవాడు. ప్రపక్రమంగా అతనిలో తనువు ఎక్కువయ్యింది. అపుడపుడు ఇంటికి వెళ్ళి గంటల తరబడి మాట్లాడుతూ కూర్చుంటేవాడు. అందరూ అన్నట్లు తనకూ నిజమనిపించింది లంచగొండి అని. కాని వారనట్లుక్రూరుడు మాత్రం కాదు. ఒక రోజు తనే అన్నాడు "చూడు సుధీర్! నేను లంచం తీసుకుంటున్నాను" అని నీకు తెలిసే ఉంటుంది కాని ఎందుకో తెలుసా "స్ట్రగిల్ ఫర్ ఎగ్జిస్టెన్స్", ఈరోజుల్లో చిన్న హ్యూన్ దగ్గర్నుండి పై ఆఫీసర్ల్‌వరకు అంతా తీసుకొంటున్నారు అట్లాంటప్పుడు మనం చేతులు ముడుచుకొని, మంచిగా వుండదల్చుకుంటే లాభం లేదు. బ్రతకలేము. లంచం తీసుకోవాలి. అది యిచ్చే వారి దగ్గరే. నాకే ప్రమోషను దక్కివ్వడం వల్లనే వచ్చింది. కాబట్టి నీకూ చెప్తున్నాను లంచం తీసికో, కాని పని మాత్రం చేసిపెట్టు, పేదలను పీడించక ఎదరి

(మిగతా 6వ పేజీలో)

దీపం

(కి వ పేజీ తరువాయి)

నాన్నకు. ఈ బాధ నుండి తప్పించుకోవాలంటే ఒకటే మార్గం,చెల్లమ్మా..." 'చెల్లమ్మా' అనే ఆ సంబోధన మాతి ప్రయాణీకుడికి ఒయాసిస్సులాగ నా మనస్సుకి ఊరట కలిగించింది.

"నీవు పీడికి పిడాదులు యిస్తావు. నీలాంటి వాళ్ళని వృద్ధిలో పెట్టుటనే మన ప్రభుత్వం పిడాదుల చట్టాన్ని సవరించింది. నీ కథ విన్న తరువాత ప్రభుత్వం చాల మంచిపని చేసిందనిపిస్తుంది. ఆ తరువాత మీ నరసు వాడు దొరికితే, మళ్ళీ చెళ్ళిచేసినట్టు హాయిగా వుంటాడ్చు. మీందు పీడి నయితే వదిలించుకో. ఎంతకాలం యిలా బాధపడ్తావు. చెప్పమ్మా! భర్తే ఒప్పుకుంటే నాకేం బాధ, నా యిష్టం వచ్చినవాడితో పోతాడు. వాడిని మాత్రం మొగడిగా లోకానికి చూపెట్టాడు అని అనుకునే వాళ్ళు కొందరున్నారు. నీవు చూస్తే ఆ రకం ఆడదానివి కావు" అన్నాడు.

"పిడాదులిచ్చే ధైర్యం లేకుండా, మాలో అడవాళ్ళు మగవాళ్ళలా పిడాదులివ్వాలంటే బాల కష్టం. మీరు అనుకన్నంత సులువుకాదు. ఇలాబ్రతకడం కంటే చావు మంచిదనిపిస్తుంది. కాని నాకు ఆత్మహత్యచేసికొని బలవంతంగా చావడం యిష్టం లేదు. దేవుడిచ్చిన ప్రాణాన్ని తిరిగి ఆ దేవుడే తీసుకుపోవాలి. కనుక ఆ పని చేయలేక పోతున్నాను. నాకు అమ్మా,నాన్నలేరు. అన్నయ్యలు మంచివాళ్ళే కాని చదివినవన్నీ చూస్తూనే చదివిపోతారు. వాళ్ళ భయంచేత అన్నయ్యలు నాకేమీసాయం చేయరు. మీరు నాకు అండగా నిలబడ్తే తెగించి అతనికి పిడాదులు యిస్తాడు' అన్నాడు.

"సరే కాని,నేనుమాత్రం మీయింటికి రాను. ఎందుకంటే నన్ను అందరూ చాల రసికుడంటారు, ఇష్టం ఉన్నవాళ్ల దగ్గరే అనుకో. మీరూ, నాకు మధ్యలో ఏం లేకపోయినా నే వస్తుంటే మీకు నా వలన చెడ్డపేరు వస్తుంది. లోకానికి కళ్లు లేవు గనుక. నా అడ్రస్ యిస్తాను. అవసరమున్నప్పుడు నన్ను కలుసుకో. నా అండ నీకెప్పుడూ ఉంటుంది. ఇంక వస్తానమ్మా" అని ఆయన చెళ్ళిపోయేడు. అతను గుమ్మం దాటుతూంటే మా ఆయన అప్పుడే లోపలికి వస్తున్నాడు.

వస్తూనే చెడ్డగా అరుస్తూ, "ఓహో! ఓహో! ఆ అలివాడైతే నచ్చలేదు. వీడైతే నచ్చాడన్నమాట. బాగుంగ ఉండా-పట్టమగలే రప్పించుకుంటావా? నా పరువు ఏం అవాలనుకుంటున్నావ్? నీ బొంగు వేషాలు నాదగ్గర పనికిరావు, జర్జాష్! ఎంత మోజు పెంచేమాత్రం వేళాపాళా లేదా! చూలాలం తింటున్నామని మెడలో బొమికలు కట్టుక తిరుగుతారనే? నీకు అంత కొవ్వు ఉందన్నమాట! మళ్ళీ వాడ్ని వగబట్టేళ నా యింటిలో చూచానంటే కైలా చేసి నీ చేతనే వండించి తింటాను. జాగ్రత్త జర్జాష్" అంటూ నా జుట్టుపట్టుకొని దూడించి, దూడించి పడిలాడు. ఆ బాధ మూడు రోజుల వరకు తగ్గలేదు.

చంద్రా! చాలసార్లు నన్ను అతను కొట్టాడు, తిట్టాడు. కాని ఆనాటి అంత బాధ నాకెప్పుడూ కలుగలేదు. కుమిలి కుమిలి ఏడ్చాను. నన్ను ఓదార్చేవాళ్ళు లేరు, సానుభూతి చూపేవాళ్ళు లేరు, శారీరక బాధకంటే మానసికబాధ నన్ను అతిశయంగా పీడించింది ఆ రోజు.

(ఇంకా ఉంది)

"తృప్తి"

నా గుండె గొంతులో
దోర్లాడుతుంటప్పుడప్పుడు
ఏమెు ఏమెు చెప్పమని
మనసు మనసులో గుసగుసలు
తిరుగులేని తిరిగిపోని
నా తృప్తి రీరాంని
నేడు కనిపించిం దొరసారి
పీకటిలోన ఒక నక్షత్రంలాగ
అది నా పాలిట నవజీవన్ సేథి
ఒక తృటి కాలం
ఆ మెరుపు వెలుగులో
చెతుకుతాను
కనుగొంటాను
నవనవోన్మేష సౌందర్యాన్ని

— పెద్ద లింబాగౌడ్

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం,అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి,శుక్లనష్టము, నపుంసకత్వము,పాల్నియా, చర్మవ్యాధులు,పోట్టు ద్వారా గూడా వైద్యంచేయబడును. వరిజీజము(ఉబ్బు),మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ.రండి.

డా॥దేవత, బోక్స్ 551, దూకాడి గుడిపక్క,తెలి. అంధ్ర: 3-6,తిరుపతి స్ట్రీట్, మద్రాసు-17.

మీ పిల్లలకి కాల్షియం శాండోజ్ ఎందుకు ఇవ్వాలి?



32 గట్టి పల్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!

కాల్షియం గ్లాండోజ్—స్విట్జర్లాండ్‌లోని గ్లాండోజ్ వారిచే రూపొందింపబడిన ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.

పిల్లల యొక్క పళ్ళు, ఎముకలూ పెరగటానికి పెద్దలకన్న రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే పిల్లలకు రోజుకు కమ్మనిని; రాడలేరు పరిగల కాల్షియం-గ్లాండోజ్ 4-6 బిళ్ళలు యిచే చాలు; పళ్ళు గట్టిపడి ఎముకలు పటిష్టమవుతాయి. దానితోబాటు వాళ్ళకు విటమిన్ సి, డి, బి12 కూడా అందుతుంది.

పెరుగుదలకు కాల్షియం కావలసిన పిల్లలు, కాల్షియం తీసుకొన్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న 4 నెలలలో చాలా ఎక్కువగా ఎదిగారని శాస్త్రీయ పరిశోధన రుజువు చేసింది.

SANDOZ

కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి

ఈ భారం చాలు డాక్టరమ్మా. పిల్లలు కలక్కుండా ఏదైనా మార్గం వుందా?

ఎందుకు లేదూ? వుంది. కావాలనుకున్న సంతతి కలిగాక కాన్పురాకుండా చేయడానికే—ట్యూబెక్టమీ ఆపరేషను. ఇది సులభమే కాదు, ప్రమాదం లేనిది.

భయం అక్కర లేదు.
ఇది చాలా సులభమైన ఆపరేషను. కొంచెం రోజుల విశ్రాంతిలో మీరు సుఖంగా లేచి తిరగవచ్చు. మీ పనులు మీరు చేసుకోవచ్చు. నెల తప్పుతానన్న భయం లేకుండా సంసారం సాగించవచ్చు. మీలో వివిధమైన మార్పులూ రావు—ఒక్క బిడ్డలు కల్గరంతే.

ట్యూబెక్టమీ
సంతాన నిరోధం కోసం స్త్రీలు చేయించుకునే ఈ ఆపరేషను ప్రమాదం లేనిది. పని పాటలు జేసుకుందుకుగాని, సంసార జీవితానికిగాని, దీనివల్ల ఇబ్బంది కల్గదు. నిజానికి, ఇక భారం పెరగదన్న ధైర్యం మీకు కొత్త ఉత్సాహాన్నిస్తుంది.

ఇద్దరి తరవాత ఆపండి.
ఈ రోజుల్లో మనం కోరుకున్నట్టు పిల్లల్ని పెంచుకోవాలంటే ఓపిక కావాలి. భారం అనిపించకూడదు సంతానం. అందుకే ఇద్దరి తర్వాత ఆపి ట్యూబెక్టమీ చేయించుకోండి. కుటుంబ భారం తగ్గించుకోండి. మీ ప్రాంతంలోని కుటుంబ నియంత్రణ కేంద్రంలో ఉచితంగా సంప్రదించండి.

రేపు మీ పిల్లల హాయికోసం నేడే వెయ్యండి పునాదులు

davp 76/588

హిమాయత్‌నగర్
ఐ.ఒ.బి వారి 6వ శాఖ
జంట నగరాలలో
ఈరోజే ప్రారంభించబడుతుంది.
రండి, మీరు ఉన్నతికి పెరగండి.
3-5-909 హిమాయత్‌నగర్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
మీ ఔన్నత్యాన్ని కోరే ఉత్తమ మిత్రుడు